RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి82 పేజీలు 04 శుక్రవారం5 సెప్టెంబర్2025




## సింగరేణికి ఫైవ్‌స్టార్ రేటింగ్ అవార్డులు

మన సాక్షి గొంతుక డెస్క్ సింగరేణిలో నాలుగు బొగ్గు గనులకు జాతీయ స్థాయిలో ఫైవ్ స్టార్ అవార్డులు లభించాయి. ఈ మేరకు గురువారం ముంబైలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సంస్థ చైర్మన్, ఎండీ ఎన్ బలరాం అవార్డులను అందుకున్నారు.



## సిమెంట్‌పై జీఎస్టీ తగ్గింపు

మన సాక్షి గొంతుక డెస్క్ సామాన్యులపై నిత్యావసర వస్తువుల భారం తగ్గించేలా జీఎస్టీ రేట్ల స్వరూపంలో కేంద్రం కీలక మార్పులు చేసింది. ఇందులో భాగంగానే సిమెంట్‌పై కూడా జీఎస్టీ రేటును తగ్గించింది.సిమెంట్‌పై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించడంతో నిర్మాణ వ్యయం తగ్గి, వినియోగదారులు, రియల్ ఎస్టేట్ రంగం లాభపడతాయని రియల్టర్స్ బాడీ క్రెడాయ్ గురువారం తెలిపింది



## వరద సాయం రూ.16,732 కోట్లివ్వండి

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ వర్షాలను జాతీయ విపత్తుగా పరిగణించి ప్రత్యేక సాయం అందించాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కోరారు ప్రాథమిక అంచనా ప్రకారం రూ.5,018 కోట్ల మేర నష్టం జరిగిందని వివరించారు. గతేడాది ఖమ్మంతోపాటు పరిసర జిల్లాల్లో భారీవర్షాల కారణంగా రూ.11,713 కోట్ల మేరకు నష్టం వాటిల్లగా, అప్పుడే దీనికి సంబంధించిన నష్ట అంచనా నివేదికను కేంద్రానికి పంపామని గుర్తుచేశారు. ఈ రెండేళ్లకు కలిపి రూ.16,732 కోట్ల సాయాన్ని తక్షణమే అందించాలని కోరారు.




# రాజకీయాలే కాదు మానవత్వం ఉండాలి

## వరదలతో నష్టపోయిన అన్ని జిల్లాలకు సాయం చేస్తాం

మన సాక్షి గొంతుక డెస్క్ విపత్తుల సమయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని, మానవత్వమే ప్రధానంగా సహాయక చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. “సమస్య వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా మానవత్వంతో వ్యవహరించాలి” అని ఆయన అన్నారు. సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను పకడ్బందీగా అమలు చేయాలని, నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రాబోయే 15 రోజుల్లో మరోసారి సమీక్ష నిర్వహించి, పరిస్థితిని పర్యవేక్షిస్తానని ముఖ్యమంత్రి తెలిపారు.వరదల కారణంగా నష్టపోయిన కామారెడ్డి జిల్లాలో తీసుకునే చర్యలు సంక్షోభ నివారణలో ఒక మోడల్ జిల్లాగా నిలవాలని అన్నారు. సహాయక చర్యలకు సంబంధించి అధికారులు పరిష్కారాలతో అంచనాలు సిద్ధం చేయాలని చెప్పారు. వారి అంచనాల ఆధారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని, 15 రోజుల తర్వాత మరోసారి పరిస్థితులను సమీక్షిస్తామని చెప్పారు. ప్రజలను ఆదుకోవడానికి తీసుకోవలసిన చర్యలపై అదికారులకు పలు సూచనలు చేశారు. వరదలతో నష్టపోయిన అన్ని నియోజకవర్గాలకు సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ రూల్స్ ప్రకారం వరద నష్టం వివరాలను నమోదు చేయాలని అధికారులకు సూచించారు.




## మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

మన సాక్షి గొంతుక డెస్క్ ఆకాశమే హద్దుగా అన్ని రంగాలలో మహిళలు ఎదగాలని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. ఇది మహిళా పక్షపాత ప్రభుత్వమని, మహిళా సాధికారతకు పెద్ద పీట వేస్తోందని చెప్పారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, పారిశ్రామికవేత్తలుగా మహిళలు వేసే ప్రతి అడుగులోనూ ప్రభుత్వం చేయూతనందిస్తుందని చెప్పారు.మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ ఈ కేంద్రాలు ఆర్థిక వ్యవస్థలకు వెన్నెముకగా నిలబడతాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యారంగం పరిశ్రమలతో కలిసి ఏర్పాటు చేస్తే ప్రపంచస్థాయిలో వారికి అవకాశాలుపుష్కలంగాలభిస్తాయన్నారు.మహిళా పారిశ్రామికవేత్తలకు మార్గదర్శకంగా మారనుందన్నారు. కేవలం వ్యాపార దృక్పథంతో కాకుండా హెల్త్ కేర్, విద్య, గ్రామీణాభివృద్ధి, డిజిటల్ రంగాల అభివృద్ధికి దోహదపడుతుందన్నారు.



## నాకు ఒక్క రూపాయి అయినా ఇచ్చారా..?

మన సాక్షి గొంతుక డెస్క్ కేంద్రమంత్రి సంజయ్ స్పందిస్తూ “మరి కనీసం ప్రెస్ మీట్ పెట్టి మోదీకి థ్యాంక్స్ అయినా చెప్పారా? ఎందుకు చెప్పలేదు? గత 20 ఏళ్లుగా మీరంతా బీఆర్ఎస్ కు దోచిపెడుతూనే ఉన్నారు. మీలో కొందరు వ్యాపారాల కోసం రాజకీయాలను వాడుకుంటున్నరు. కొందరు రాజకీయ నాయకులై వ్యాపారాలను పెంచుకుంటరు. వచ్చిన సొమ్ముతో రాజకీయాలు చేస్తారు. మాలోంటోళ్లను ఓడగొట్టాలని చూస్తరు.”అని చురకలంటించారు.”ఏనాడైనా మీరు నాకు ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? నేను గెలిచిన తరువాత కూడా మీలో ఒక్కరైనా నా దగ్గరకు వచ్చి కనీసం బొకే అయినా ఇచ్చారా? ఒక్క స్వీటు ముక్క కూడా తిన్పించలేదు కదా. సమాజానికి సేవ చేయాలనే ఆలోచన మాత్రం మీకు రావడం లేదు.”అని వ్యాఖ్యానించారు.

## చట్టసభల్లో 50 శాతం

# రిజర్వేషన్ సాధించడమేలక్ష్యం...




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 4 చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లు 50% సాధించేంత వరకు పోరాటం చేయాల్సిన అవసరం ఉన్నదని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు బుధవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రికా ప్రకటన లోత్వరలో జరగనున్న స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు ఒప్పుకున్నప్పటికీ ఇక ముందు జరిగే అసెంబ్లీ మరియు పార్లమెంటు ఎన్నికల్లోగా దేశవ్యాప్తంగా చట్టసభల్లో అసెంబ్లీ పార్లమెంటుకు బీసీ కులాల వారికి 50% రిజర్వేషన్ సాధించే వరకు పోరాటం చేయాల్సిన అవసరం ఉన్నదని బీసీ కులాల ఉద్యమ పోరాట ఫలితాలు ఒక్కొక్కటిగా సాధించుకున్న ఈ తరుణంలో ఈ ఉద్యమాన్ని ఇలాగే కంటిన్యూ చేసి 2028లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు గాని 2029 లో జరగనున్న లోక్ సభ ఎన్నికలు గాని బీసీ కులాల వారికి చట్టసభల్లో 50% రిజర్వేషన్ సాధించే వరకు పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన వెల్లడించారు.కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు కోసం అనేక సంవత్సరాలుగా బీసీలకు సాధన సమితి కేంద్ర ప్రభుత్వాన్ని కోరినప్పటికీ కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం తిరస్కరిస్తూ వస్తున్నదని అందుకు రాష్ట్రంలోని బిజెపి నాయకులు వీడి ప్రధానమంత్రి పై ఒత్తిడి తెచ్చేలా ప్రవర్తించాలని కేవలం పత్రిక ప్రకటనలకే పరిమితం కారాదని ఆయన హితవు పలికారు.



### 9 ఫైర్ బాయిస్ యూత్ ఆధ్వర్యంలో

# జర్నలిస్ట్ కి సన్మానం...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 3 హైదరాబాద్ రాజు కాలనీలోని ప్రాంతంలో 9 ఫైర్ బాయిస్ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గురువారం రోజున మహా అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన మన సాక్షి జర్నలిస్ట్ రాజగోపాల్ ను యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మొదట శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందచేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బండారి నవీన్ గౌడ్ దర్గా చిన్న భాయ్ సి ప్రదీప్ వినోద్ నాయుడు లక్ష్మణ్ రాజేందర్ ప్రసాద్ రాజు దీపక్ సంతోష్ రమేష్ ప్రశాంత్ సాయి కిరణ్ సునీల్ చంటి ఆరు వెంకటేష్ చేతన్ గౌడ్ మురళి ప్రదీప్ దుర్గా రాము. కే నారియ రాజు హను నరేష్ గురుమూక్ ప్రేమ్ శ్రీకాంత్ అనీష్ రెడ్డి బాబాయ్ శ్రీకాంత్ సంతోష్ కలీం నాగరాజు షరీఫ్ నరసింహ కుమార్ సాయి సిద్దు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి




మన సాక్షి గొంతుక కోరుట్ల సెప్టెంబర్ 04 : కోరుట్ల నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మండల%శీ% కోజన్ కొత్తూరు కేశవపూర్ కోమటి కొండాపూర్ ఎర్దండి గ్రామాలలోనీ వరి,పసుపు,మొక్కజొన్న తదితర పంటలు నీట మునిగి పోయాయని ఆయా గ్రామాల రైతులు మానుక ప్రవీణ్ కుమార్ తో మొరపెట్టుకోగా నష్టపోయిన ఆయా గ్రామాల రైతులు బాసెట్టి లింగన్న బాసెట్టి లక్ష్మీనారాయణ రాజా గంగారం రాజన్న వెల్లాల నరేష్ నాగన్న గుండ్ల గణేష్ బెంగాల గంగాధర్ రాజేందర్ రాజశేఖర్ నరసవ్వ మొదలగు పంట రైతుల నష్టాన్ని పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని అలాగే జిల్లా కలెక్టర్ జిల్లా మంత్రి వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలని మానుక ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కటకం మహదేవ్ రఫీ దిన్ మారుతి గజ్జెల్లి గణేష్ శంకర్ రమేష్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిప్యూటీ

# డిఎం కు వినతి పత్రం




ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు ఆర్టీసీ డిప్యూటీ డిఎం మేడం కు సిద్దిపేట నుండి ముస్తాబాద్, కొండాపూర్ మీదుగా ఎల్లారెడ్డిపేట వరకు, ఎల్లారెడ్డిపేట నుండి కొండాపూర్, ముస్తాబాద్, సిద్దిపేట మీదుగా సికింద్రాబాద్ కు నూతన బస్సు సర్వీస్ ను ప్రారంభించాలని మరొక్కసారి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. గతంలో అనగా 23 జూన్ 2025న డి ఎం కి 100 మంది సంతకాలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. డి ఎం ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది మార్వాడి గంగరాజు , తినేటి రామ్ రెడ్డి పెద్దూరి శ్రావణ్ కుమార్ , క్యారం రామచంద్రం ఉన్నారు

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



మన// సాక్షి// గొంతుక/ గోదావరిఖని//కార్పొరేషన్ ఏరియా.ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ స్థానిక పోలీస్ అధికారులు, అగ్నిమాపక శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. రాబోయే గణేష్ నిమజ్జన కార్యక్రమం శాంతియుతంగా, సురక్షితంగా, ఎటువంటి ఆటంకాలు లేకుండా పూర్తి కావడానికి అన్ని విభాగాల సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సూచించారు.అంతేకాకుండా నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన రోడ్డు సౌకర్యాలు, ట్రాఫిక్ నియంత్రణ, లైటింగ్, తాగునీరు, వైద్య సదుపాయాలు, అగ్నిమాపక వాహనాలు, శానిటేషన్, భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటూ ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్స్, తాజా మాజీ.నాయకులు. బొంతల రాజేష్ మహంకాళి స్వామి దీటి బాలరాజు తదితరులు పాల్గొన్నారు

# సామాజిక సేవలో లిమ్స్ హాస్పిటల్



శంషాబాద్, సెప్టెంబర్ 4(మన సాక్షి గొంతుక): రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని లిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఉత్సవాల 8వ రోజున విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని గణపతి ఆశీస్సులు పొందారు.లిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రామ్ రాజ్ మాట్లాడుతూ, “నవరాత్రులను భక్తి శ్రద్ధలతో, ఎలాంటి అవకతవకలు, హానికర సంఘటనలుజరగకుండా జాగ్రత్తలు పాటిస్తూ దిగ్విజయంగా పూర్తి చేయాలి. అన్నదానం చేసినప్పుడు భక్తుల ఆశీర్వాదాలు నిజమైన సంపద. లోకంలో అన్నదానం మిన్న, ఆ దీవెనలు శాంతి, సంతోషాన్ని ఇస్తాయి,” అని అన్నారు.సామాజిక సేవలో లిమ్స్ హాస్పిటల్ ఎల్లప్పుడూ ముందుంటుందని, వైద్య సేవలతో పాటు భక్తిపరమైన కార్యక్రమాలు, దానధర్మాలలోనూ పాల్గొంటామని డాక్టర్ రామ్ రాజ్ స్పష్టం చేశారు.డాక్టర్ రామ్ రాజ్ మాట్లాడుతూ, “ఈ నవరాత్రులు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలి. అవకతవకలు లేకుండా, హానికర సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించి, దిగ్విజయంగా ఉత్సవాలు పూర్తి చేయాలని కోరుకుంటున్నాను,” అని తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు:ఈ కార్యక్రమంలో డాక్టర్ నిషిత్ రెడ్డి, డాక్టర్ శ్వేత, డాక్టర్ అనురాధ, డాక్టర్ సాయి, డాక్టర్ ప్రవీణ్, అనిల్, హాస్పిటల్ సిబ్బంది, ప్రాంతీయ ప్రముఖులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### గణేశుని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన

# ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని//గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా హనుమాన్ నగర్ లోని పలు వినాయక మండపంలోని వినాయకులను దర్శించుకుని కొబ్బరికాయ లు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించిన లిరామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్స్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామ ప్రజలను చల్లగా చూడాలి

### వినాయకుని మండపం దగ్గర అన్నదానం






మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండ నాగరం గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటుచేసిన వినాయకుని మండపం వద్ద కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్ల సురేందర్ రెడ్డి సత్యలక్ష్మి దంపతులు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలు పాడి పంటలను చల్లగా చూడాలని కోరారు అనంతరం మహానదన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇజ్జగిరి రాములు చల్ల రమేష్ రెడ్డి, నిడిగొండ సత్తయ్య, విగ్రహ దాత ఇజ్జగిరి పరుశరాములు, ఇజ్జగిరి కరుణాకర్, ఇజ్జగిరి నరేష్,బుస రాజు రవి, తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులపంపిణీ

### జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.జనగామ జిల్లాబచ్చన్నపేట మండలానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు అందించారు, ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రైతు బందు మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ బావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు,అలింపూర్ మాజీ సర్పంచ్ నరెడ్ల బాల్ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మాజీ అధ్యక్షులు దూడల కనకయ్య గౌడ్, సీనియర్ నాయకులు మల్లవరం వెంకటేశ్వర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు వద్దేపల్లి ఉపేందర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కానుగంటి బాలచందర్, పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్, కంసాని మహేందర్ రెడ్డి, కోయడి శ్రీనివాస్ గౌడ్, ఎండి షబ్బీర్, దుసరి సిద్దార్థ గౌడ్, రాజుపేట గోపాల్ , పాల్గొన్నారు, చెక్కుల అందుకున్న లబ్ధిదారులు,ఎమ్మెల్యే కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎరువులు అందక రైతులు ఆవేదన

## - సమస్య పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి.





మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 4 విజయభాస్కర్ అలంపూర్ ఎమ్మార్వో, మరియు వ్యవసాయ అధికారులను కలిసిన బి.ఆర్.ఎస్ నేతలు మహేష్ గారు శ్రీనివాసులు ఈరోజు అలంపూర్ పట్టణంలోని ఎమ్మార్వో శ్రీమతి మంజుల గారికి మరియు మండల వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి గారిని బి. ఆర్. యస్ నేతలు, మహేష్ గారు, శ్రీనివాసులుగారు కలసి, మాట్లాడుతూ రైతులు ఎరువుల కొరత కారణంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని, సకాలంలో ఎరువులు అందడం లేదని రైతులు రోజుల తరబడి యూరియా కోసం ఎదురు చూస్తున్నారని. ముఖ్యంగా కౌలు రైతులు వారికి పాస్ బుక్కులు లేకపోవడంతో వారు పాస్ బుక్ ఉన్నటువంటి రైతులను బతిమిలాడి తీసుకున్న వ్యవసాయ అధికారులు మాత్రం రెండు బస్తాలు మాత్రమే ఇవ్వడంతో రైతులు లబోదిబోమంటూ ఎరువుల కేంద్రాలలో రోజుల తరబడి ఎదురు చూస్తున్నారు.రైతులకు పంటకు సరిపడా యూరియా ఎరువులను అందకపోవడంతో పంటల దిగుబడి దెబ్బతింటుందని రైతులు ఆవేదన చెందుతున్నారని అధికారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నేతలు మరియు రైతులు పాల్గొనడం జరిగింది

# ముందుగానే జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.





మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 4 విజయభాస్కర్ జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం అంతంపల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు, వారి గురువులనుఘనంగాసన్మానించారు.పాఠశాల విద్యార్థులు సర్వేపల్లి రాధాకృష్ణ గారి గురించి, ప్రతిఒక్కరి జీవితంలో గురువు స్థానం ఎల్లప్పుడూ ప్రత్యేకమైనదిఅని, గురువు గొప్పదనం గురించి అద్భుతంగా మాట్లాడటం జరిగింది..వారి ప్రసంగాలలో గొప్పగా మాట్లాడిన విద్యార్థులకు ఉపా ధ్యాయులు బహుమతులు ఇవ్వడం జరిగింది.ప్రధానోపాధ్యాయులు రంగన్న సార్ మాట్లాడుతూ..ప్రతి విద్యార్థి సర్వేప ల్లి ని ఆదర్శంగా తీసుకోవాలని సాధారణ కుటుంబం నుండి వచ్చిఉపాధ్యాయుడిగా ఉంటూ రాష్ట్ర స్థాయికి ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు సూచిం చారు. ఈ కార్యక్రమం లో ఉపా ధ్యాయులురాజు,పరుశురాం,అశోక్,వాలంటీర్ దానయ్య విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



### ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు

# బంగారు వెండి పథకాల అందజేత

#### ఏవిఆర్ జ్యువెలర్స్ అధినేత అక్కనపల్లి వీర వెంకట మణికంఠ శ్రీకాంత్

మన సాక్షి గొంతుక కోరుట్ల సెప్టెంబర్ 04 : కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ అష్టలక్ష్మి సహిత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద బుధవారం రాత్రి వినాయకునికి విద్యా గణపతి పూజ నిర్వహించి విద్యార్థులకు కంకణ ధారణ చేపట్టి బుక్కులు పెన్నులు పంపిణీ చేశారు.అనంతరం 10 వ తరగతి , ఇంటర్మీడియట్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అక్కనపల్లి వీర వెంకట మణికంఠ శ్రీకాంత్ జ్యువెలర్స్ (ఏవిఆర్) ఆధ్వర్యంలో స్వర్ణ రజత పథకాలను అందజేశారు.ఈ సందర్భంగా 10 వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన చందనగిరి మనోజ్ఞ కు స్వర్ణ పథకం,కాసాని నానికి స్వర్ణ పథకం, ఆడెపు గౌతమ్ కు స్వర్ణ పథకం,ఇంటర్మీడియట్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన దొంతుల కార్తికేయ కు స్వర్ణ పథకం అందజేశారు.ఈ సందర్భంగా ఏవిఆర్ జువెల్లర్ అధినేత మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని మునుముందు విద్యార్థులు దీనిని ఆదర్శంగా తీసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు బూరుగు రామస్వామి గౌడ్ అధ్యక్షులు ముత్యాల గంగాధర్ ప్రధాన కార్యదర్శి ఉప్పులూటి రాఘవులు ఉపాధ్యక్షులు పడాల వెంకటేశ్వరరావు కోశాధికారి చెన్న శ్రీనివాస్ సహాయ కార్యదర్శి చింతకుంట రాకేష్ ప్రచార కార్యదర్శి నీలకంఠ శ్రీనివాసరాజు గౌరవ సలహాదారు రేగుల మోహన్ రాజోలి భూమయ్య తోడూరి సతీష్ గౌడ్ చౌడారపు రాంప్రసాద్ ఆడెపు కిరణ్ కుమార్ అక్కెనపల్లి వెంకటరమణ కార్యవర్గ సభ్యులు ఇల్లెందుల వెంకట్ రాములు జక్కుల లక్ష్మీనర్సయ్య రా సూరి వేణుగోపాల్ వంగ శ్రీధర్ రాపెల్లి ప్రవీణ్ నల్ల శివ నునుగొండ రవి ఆడిటర్స్ సిరిపురం వెంకటేష్ కోటగిరి మహేష్ ఆదర్శనగర్ కాలనీవాసులు యువకులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా క్రికెట్ అకాడమి వైస్ కెప్టెన్ గా మనివర్ధన్




మన సాక్షి గొంతుక కోరుట్ల సెప్టెంబర్ 04: జగిత్యాల జిల్లా క్రికెట్ అకాడమి వారు నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థి దుంపేట మనివర్ధన్ (10 వ తరగతి ) అత్యుత్తమ ప్రతిభ కనబరచి ఇండియన్ బాయ్స్ టీం కు వైస్ కెప్టెన్ గా ఎన్నిక కావడం జరిగినది.వైస్ కెప్టెన్ గా ఎన్నికైన మనివర్ధన్ ను పాఠశాల వ్యవస్థాపకులు తుమ్మన పల్లి సత్యనారాయణ, కరస్పాండెంట్ తుమ్మన పల్లి మనోజ్ కుమార్, ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

### బోరుబావికి మరమ్మతులు చేయించిన

# మాజీ సర్పంచ్ జక్కల భాస్కర్



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడ్ మండలం తెరాటి గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని బంటు వారి గూడెంలో గత వారం రోజుల క్రితం బోరుబావి పాడవడంతో గ్రామస్తులు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ జక్కల భాస్కర్ గురువారం బోరుబావికి మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకొచ్చాడు.అదేవిదంగా నిరూపయోగంగా ఉన్న వీధి లైట్లను తొలగించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసాడు.ఈ కార్యక్రమంలో గుండెబోయిన రాములు,, బోయిన సైదులు, శ్రీనయ్య, బుయ్య అంజయ్య, పెద్ద వెంకటయ్య, బుయ్య నరేష్, బుయ్య మహేష్, బుయ్య వెంకటయ్య, జింకల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంపోడు మండలంలో క్వాంటం యుగం సెమినార్



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం క్వాంటం యుగం ప్రయోజనాలు, సమస్యలు అనే అంశంపై మండల స్థాయి సెమినార్ జరిగింది. వివిధ పాఠశాలల విద్యార్థినీ%-%విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.జడ్.పి.హెచ్.ఎస్ పాల్వాయి విద్యార్థిని మల్లోజు దీక్షిత అద్భుతమైన ప్రసంగంతో మొదటి బహుమతి సాధించారు. ఎంఈఓ ఎన్యాదగిరిప్రధానోపాధ్యాయురాలు ఎం విజయలక్ష్మి మేడందీక్షిత విజయాన్ని ప్రశంసించి అభినందనలు తెలిపారు.సైన్స్ ఉపాధ్యాయురాలు వై రమణ మేడంవిద్యార్థులను ప్రోత్సహిస్తూ కార్యక్రమంలో పాల్గొన్నారు.మల్లోజు దీక్షిత విజయం పాఠశాలకు గర్వకారణం. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు కోరుకుంటున్నాం



### భరత్ నగర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో

# అన్న దాన కార్యక్రమం..

ఖిల్లా ఘనపూర్ మండల్ సెప్టెంబర్ 04మన సాక్షి గొంతు క:,)వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండల కేంద్రంలో భరత్ నగర్ కాలనీలో వెలసిన గణేష్ దగ్గర అన్నదాన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో భారత్ నగర్ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు బండారి శ్రీరామ్ రామ్ దత్త శివ.నాగరాజు.చేగుంట రామకృష్ణ వరుణ్ రెడ్డి గణేష్ నాయుడు శివ క వ లి హరీష్. విగ్నేష్ రమేష్ రామకృష్ణ శ్రీనివాస్ సాక రాఘవేందర్ సాక సాయి శంకర్ రాఘవ రెడ్డి పవన్ కుమార్ వర్కాల పవన్ కుమార్ దేవరశెట్టి లక్ష్మణ్ గ్రామ పెద్దలు పిల్లలు పాల్గొన్నారు..



# మండలంలో వివిధ గణేష్ మండపాలను

#### సందర్శించిన డిసిపి సునీత రెడ్డి, ఎసిపి కేపీవీ రాజు

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం: యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి, పిల్లిపల్లి మేడిపల్లి, బేగరి కంచ గ్రామాలలో పలు వినాయక మండపాలను సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం డిసిపి సునీత రెడ్డి మాట్లాడుతూ వినాయక నిమజ్జనం ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని మండప నిర్వహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ కేపీవీరాజు, యాచారం సిఐ నందీశ్వర్ రెడ్డి, గ్రీన్ ఫార్మసిటీ సీఐ సత్యనారాయణ, ఎస్సై లు పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

### పుట్టినరోజు సందర్భంగా ప్రైమరీ స్కూల్ పిల్లలకు

# స్పోర్ట్స్ యూనిఫామ్ పంపిణీ



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు: నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామంలో ని అంబేద్కర్ కాలనీలో ఉన్న ప్రైమరీ స్కూల్ పిల్లలకు మాజీ సర్పంచ్ మనవరాలి పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని పిల్లలకు ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూపిల్లల్లో చదువుతోపాటు, క్రీడాస్ఫూర్తి పెంపొందించడం, ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.గ్రామ ప్రజలు మాజీ సర్పంచ్ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు మరింత జరుగాలని కోరుకున్నారు. పాఠశాల పిల్లలు కొత్త స్పోర్ట్స్ యూనిఫాంలతో ఆనందంగా కనిపించారు. ఈ కార్యక్రమంలో దండు యాదయ్య, నల్ల వెంకటయ్య, నల్ల లచ్చయ్య, కేతపల్లి నవీన్, బుషిపాక రమేష్, మారపాక గిరిబాబు, అందుగుల నగేష్, కొం(డపల్లి దుర్గయ్య, నల్ల శంకర్, నల్ల నాగరాజు, చింతల గిరిబాబు, నాగరాజు, రజినీకాంత్, రాము, ప్రసాద్, శీను, చంద్రయ్య, దుర్గయ్య ,తదితరులు పాల్గొన్నారు.

### లడ్డు రూ.1 లక్ష 11 వందల 11 లకు కైవసం

# చేసుకున్న మిరియాల రామకృష్ణ




మన సాక్షి గొంతుక ప్రతినిధి: శంకర్‌పల్లి/(రాజేష్ గౌడ్ గండేటి)శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో రుద్ర యూత్ ఆధ్వర్యంలో 14వ సంవత్సరం ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జనం బుధవారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా 21 కేజీల లడ్డూను ప్రముఖ వ్యాపారవేత్త మిరియాల రామకృష్ణ స్నేహ దంపతులు 1లక్ష 11 వందల 11లకు కైవసం చేసుకున్నారు. అనంతరం లడ్డు విజేతను ఉత్సవ కమిటీ సభ్యులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి లడ్డును అందజేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ లడ్డూకు వచ్చిన నగదును సేవా కార్యక్రమాలకు, అనాథ శరణాయాలకు ఉపయోగిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ దండు సంతోష్ కుమార్, మిరియాల రాజేశ్వర్ స్పందన ఉన్నారు.

# తంగళ్ళపల్లి గంగన్నగూడ రూట్‌లో బస్సులు నడపాలి



శాద్‌నగర్, సెప్టెంబర్ 4(మన సాక్షి గొంతుక)కొద్ది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు కొందుర్గు మండలం వెంకిర్యాల వద్ద తాత్కాలిక బ్రిడ్జి తెగిపోవడంతో రాకపోకలు అంతరాయం కలిగాయి. దీంతో పేద విద్యార్థులు, రైతులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో తంగళ్ళపల్లి, విశ్వనాధపురం, చెరుకుపల్లి, గంగన్నగూడ గ్రామాల మీదుగా ఉదయం, సాయంత్రం రెండు పూటలా బస్సు సౌకర్యం కల్పించాలని షాద్‌నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఉషకు వినతిపత్రం అందజేశారు.ప్రజల ఇబ్బందులను తగ్గించండి %-% నేతల విజ్ఞప్తిగ్రామాల్లో విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లడంలో, రైతులు మార్కెట్ యార్డులకు చేరడంలో తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని, తక్షణమే బస్సులు నడపాలని నేతలు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు గుండేటి శివారెడ్డి, మండల నాయకులు ఎర్ర రవి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నరు

# జర్నలిస్టులారా సమస్యలపై కదం తొక్కుదాం!

## రంగారెడ్డి జిల్లా 3వ మహాసభకు షాద్‌నగర్ నియోజకవర్గ సన్నాహక సమావేశం విజయవంతం

## మహాసభ నిర్వహణ కమిటీ చైర్మన్ చిలువేరు సురేష్ పిలుపు



షాద్‌నగర్, సెప్టెంబర్ 5(మన సాక్షి గొంతుక):"జర్నలిస్టులారా%ొ% ఒక్కటిగా నిలబడుదాం. సమస్యలపై కదం తొక్కుదాం. చర్చించి, సాధించే దిశగా ముందుకు సాగుదాం" అని టెలంగానా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (%ఱఔజీఖీ%) నాయకులు పిలుపునిచ్చారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని జర్నలిస్టుల సమావేశం గురువారం జహంగీర్‌పీర్ దర్గాలో జరిగింది. వచ్చే నెల 26న జరగనున్న రంగారెడ్డి జిల్లా 3వ మహాసభ సన్నాహక సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ జర్నలిస్టులు తమ సమస్యలను వివరిస్తూ చర్చించగా, వాటి పరిష్కారానికి పోరాటం తప్పనిసరి అని జిల్లా నాయకులు హామీ ఇచ్చారు. అనంతరం టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు జహంగీర్‌పీర్ బాబాకు నైవేద్యం సమర్పించారు.పోరాటాలకు శ్రీకారం చైర్మన్ చిలువేరు సురేష్"ఇది జర్నలిస్టు సమస్యల సాధనలో తొలి అడుగు మాత్రమే. భవిష్యత్తులో మరింత కఠినమైన పోరాటాలు జరగనున్నాయి. వచ్చే నెల మహాసభల్లో అన్ని అంశాలు చర్చకు వస్తాయి. జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలి" అని మహాసభ నిర్వహణ కమిటీ చైర్మన్ చిలువేరు సురేష్ స్పష్టం చేశారు.రాజీలేని పోరాటం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస చారిజర్నలిస్టుల సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటం సాగుతుందని, స్థానిక సమస్యలను ప్రధాన ఎజెండాగా తీసుకుని ముందుకు వెళ్ళాల్సినఅవసరంఉందని మహాసభ



నిర్వహణ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస చారి పిలుపునిచ్చారు.మౌనంగానే ఎదుగుదాం %-% ఉపాధ్యక్షుడు షేరిబాయి గణేష్"మన పోరాటానికి ప్రత్యేకమైన ప్రచారం అవసరం లేదు. మౌనం గానే కూడా పోరాటం చేయగలం. జర్నలిస్టుల ప్లాట్ల సమస్యతో పాటు అనేక అంశాలను సాధించే వరకు వెనక్కి తగ్గం" అని ఉపాధ్యక్షుడు షేరిబాయి గణేష్ అన్నారు.ఒక్కటిగా ఉంటేనే విజయం %-% సీనియర్ జర్నలిస్టు ఎల్. మోహన్ రెడ్డి"పాత్రికేయులు అందరూ ఒక్కటిగా ఉంటేనే సమస్యల పరిష్కారం సాధ్యం. కేవలం వృత్తిపైనే ఆధారపడకుండా ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూసుకోవాలి. జర్నలిస్టుల ప్లాట్ల కోసం, ఆరోగ్య భద్రత కోసం సంఘం బలమైన పోరాటం చేయాలి" అని ఆయన అన్నారు.ఎల్లప్పుడూ అండగా ఉంటాం జర్నలిస్టు కేపీ"జర్నలిస్టులకు అన్యాయం జరిగితే సహించే ప్రసక్తే లేదు. క్రమశిక్షణతో సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారం సాధించాలి" అని జర్నలిస్టు ఎండి ఖాజా పాషా (కేపీ) అన్నారు.సమావేశంలో పాల్గొన్నవారుటిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మూడవ మహాసభ నిర్వహణ కమిటీ చైర్మన్ చిలువేరు సురేష్, సలహాదారు ఎండి ఖాజా పాషా (కేపీ), ప్రధాన కార్యదర్శి శ్రీనివాస చారి, ఉపాధ్యక్షుడు షేరిబాయి గణేష్, జిల్లా కార్యదర్శి సైదులు, ఉపాధ్యక్షులు లక్కాకుల రమేష్ కుమార్, ఆంజనేయులు, నియోజకవర్గ నేతలు రాఘవేందర్ గౌడ్, నరేష్, సీనియర్ జర్నలిస్టులు ఎల్. మోహన్ రెడ్డి, భవాని వేణుగోపాల్, ఇతరులు పాల్గొన్నారు.నియోజకవర్గంలోని కొత్తూరు, కేశంపేట, బూర్గుల మండలాలు సహా అన్ని ప్రాంతాల జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# టీడబ్ల్యూజేఎఫ్ న్యాయ సలహాదారుగా కంచిరాజగోపాల్




షాద్‌నగర్, సెప్టెంబర్ 4(ప్రజా గొంతుక)తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) షాద్‌నగర్ డివిజన్ న్యాయ సలహాదారుగా ప్రముఖ సీనియర్ న్యాయవాది కంచి రాజగోపాల్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ విషయాన్ని డివిజన్ అధ్యక్షుడు జే. రాఘవేందర్ గౌడ్, కార్యదర్శి నరేష్, జిల్లా కమిటీ సభ్యులు లక్కాకుల రమేష్‌కుమార్, నరసింహారెడ్డి గురువారం జేపీ దర్గాలో జరిగిన సమావేశంలో ప్రకటించారు.జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగాజర్నలిస్టులు వృత్తి నిర్వహణలో అనేక న్యాయ సమస్యలు ఎదుర్కొనే సందర్భాలు వస్తాయని, అలాంటి వేళల్లో కంచి రాజగోపాల్ సూచనలు, సలహాలు ఎంతో తోడ్పడతాయని వారు తెలిపారు. గతంలో కూడా ఆయన సామాజిక దృక్పథంతో జర్నలిస్టులకు అండగా నిలిచారని గుర్తుచేశారు.ఈ సందర్భంగా కంచి రాజగోపాల్ మాట్లాడుతూ %-% "జర్నలిస్టులు సమాజానికి అద్దం పట్టే వృత్తి నిర్వహిస్తున్నారు. వారికి ఎదురయ్యే న్యాయ సమస్యల్లో సలహాలు ఇవ్వడానికి నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను" అని హామీ ఇచ్చారు.సభలో పాల్గొన్న పలువురు జర్నలిస్టు సంఘం నాయకులు, జిల్లా నాయకులు రాజగోపాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణి

## కాంగ్రెస్ కార్యకర్త ఇజ్జగిరి కరుణాకర్



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేటమండలంలోని బండనాగరం గ్రామంలో నూతన రేషన్ కార్డు లబ్ధిదారులకు బియ్యం పంపిణి చేశారు. అనంతరం కాంగ్రెస్ కార్యకర్త ఇజ్జగిరి కరుణాకర్ మాట్లాడుతు గత ప్రభుత్వం 10 సంవత్సరాల నుండి ఒక్క రేషన్ కార్డు ఇవ్వని ప్రభుత్వంను ప్రజలు ప్రతి పక్షంలో కూర్చుండబెట్టారు. నూతన రేషన్ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వనికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలుతెలిపారు.ఈ కార్యక్రమంలో బియ్యం లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



# వినాయకుడి లడ్డు దక్కించుకున్న

## నారోజు శ్రీకాంత్ చారి- గాయత్రి దంపతులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండల కేంద్రంలోని నాంపల్లి రోడ్డులో బజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి నిమజ్జనం సందర్భంగా గురువారం నిర్వహించిన వినాయకుడి లడ్డు వేలం పాటలో గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన నారోజు సత్యనారాయణ చారి- ఈశ్వరమ్మ దంపతుల కుమారుడు నారోజు శ్రీకాంత్ చారి- గాయత్రి దంపతులు వారి కుమారులు శిరీష్,భవ్యష్ రామ్ 53,000 రూపాయలకు వినాయకుడి లడ్డూను దక్కించుకున్నారు. వినాయకుడి లడ్డూను దక్కించుకున్న నారోజు సత్యనారాయణ చారి- ఈశ్వరమ్మ దంపతులు మరియు నారోజు శ్రీకాంత్ చారి- గాయత్రి దంపతులను భజరంగ్ దళ్ యూత్ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వినాయకుడి లడ్డూను దక్కించుకున్న శ్రీకాంత్ చారి-గాయత్రి దంపతులు మాట్లాడుతూ.. వినాయకుడి లడ్డూను వేలం పాటలో దక్కించుకోవడం సంతోషకరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ్ యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టెక్నాలజీ తో సరికొత్త ఆవిష్కరణ చేపట్టిన స్పీడు బిల్డ్ వికేఆర్ కంపెనీ




సెప్టెంబర్ 4 మన సాక్షి గొంతుకహైదరాబాద్ నగరానికి చెందిన వికేఆర్ డ్రీమ్ హౌస్,స్పీడ్ బిల్డ్ కన్స్ట్రక్షన్ చైర్మన్ కృష్ణ తేజ మాట్లాడుతూ,షేర్ వాల్ టెక్నాలజీతో అతి తక్కువ ఖర్చుతో ఎన్నో అద్భుతమైన బిల్డింగ్స్ నిర్మాణం చేయవచ్చు అని అన్నారు,తొర్రూర్ మండల కేంద్రానికి అతి చేరువలో అమ్మపురం విలేజ్ లో, ఫ్రీ లాంచింగ్ సందర్భంగా ఈ టెక్నాలజీ వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని అన్నారు, ప్రధానంగా లాటరల్ ఫోర్స్ తగ్గించడానికి ఉపయోగిస్తారు, లాటరల్ ఫోర్స్ అంటే డి ఎల్ అలాగే ఎల్ ఎల్,డిఎల్ అంటే డెడ్ లైవ్ లోడ్,ఎల్ ఎల్ అంటే లైవ్ లోడ్,డెడ్ లోడ్ అంటే స్థిరమైన బరువు ఉంటుంది,షీర్ వాల్ అంటే సిస్మిక్ లోడ్ విండ్ లోడ్ నుంచి కాపాడుతాయి,అంటే భూకంపాలు భూమి కంపించినప్పుడు గోడలను కాపాడుతుంది,ఈ టెక్నాలజీ వల్ల గోడల లోనే రాడ్స్ పెట్టి కాంక్రీట్ తో బిల్డింగ్ ని స్ట్రాంగ్ గా సింథటిక్ గా తయారు చేస్తారు,షీర్ వాల్ కన్స్ట్రక్షన్ లో ముందుగానే ఎలక్ట్రిక్,వాటర్, ప్లంబింగ్,ప్లాస్టింగ్ అవసరం ఉండదు, అలాగే వర్క్ స్పీడ్ గా జరుగుతుంది, సాధారణంగా కట్టే పిల్లర్స్ గోడల కంటే ఎక్కువ బలం చేకూరుతుంది, గోడలు సన్నగా మరియు లైట్ వెయిట్ గా ఉంటాయి,క్రాక్ సమస్య ఉండదు,వర్కర్ సమస్య ఉండదు, ఇండిపెండెంట్ హౌస్ అలాగే అపార్ట్మెంట్స్,విల్లాస్ కూడా నిర్మించి ఇవ్వబడును,ఈమధ్య కాలంలో తెలంగాణ గవర్నమెంట్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు కూడా అతి తక్కువ ధరలో 50 నుంచి 60 గజాలలో 400 వందల ఎస్ ఎఫ్టీ లో సింగల్ బెడ్ రూమ్ అలాగే 600 ఎస్ ఎఫ్టి లో, కస్టమర్ బడ్జెట్ను బట్టి సుమారుగా ఐదు నుంచి ఆరు లక్షలలో 15 20 రోజులలో సులభంగా అలాగే ఎంతో దృఢంగా ఇంటి నిర్మాణాన్ని చేపట్టవచ్చు,పేద మధ్యతరగతి వాళ్లకు సొంత ఇంటి కలను నెరవేస్తుంది మా స్పీడ్ బిల్డ్ కన్స్ట్రక్షన్ కంపెనీ,కస్టమర్లతో పాటు కంపెనీ కి జిల్లాల వారీగా మండలాల వారీగా డిస్ట్రిబ్యూటర్లు కూడా అవసరం ఉంటుంది,ఆసక్తి ఉన్నవారు ఆ కంపెనీని సంప్రదించి వాళ్ళ సొంత ఇంటి కలను నెరవేర్చుకోవాలని కోరుకుంటున్నాము,మీకు మిగతా విషయాలు తెలియాలనుకుంటే మీరు సంపాదించాల్సిన ఫోన్ నెంబర్స్,,9666985222,8179761888,, సదా మీ సేవలో....

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



సెప్టెంబర్ 4 మన సాక్షి గొంతుకఆత్మకూర్(ఎం)పల్లెర్ల గ్రామానికి చెందిన పల్లపు మచ్చగిరి అనారోగ్య కారణంతో మృతి చెందారు, విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, 5000/- వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి,నిమ్మారెడ్డి నరేందర్ రెడ్డి,దండు గోపాల్,ఉడుత సత్తయ్య, మంగ శ్రీనివాస్,పల్లపు అశోక్,మేడి రవి,దండు నవీన్, కొమ్మిరి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు,

# శ్రీ వాసవి ఒకేషనల్, జూనియర్ కళాశాలలో విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం కేంద్రంలో శ్రీ వాసవి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో అంగరంగ వైభవంగా విగ్నేశ్వరుని పూజలు కళాశాల చైర్మన్ మాదారం రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం,ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాదారం రమేష్ గౌడ్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు, యువత, దైవభక్తితో, సంస్కృతి, సంప్రదాయాలతో కూడిన పద్ధతులను అలవర్చుకోవాలని తెలిపారు. ఈ సంవత్సరం కళాశాలలో విద్యార్థులు శ్రద్ధ ,పట్టుదలతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని, విఘ్నాలు అందించే వినాయక స్వామిని, వేడుకొని, విద్యార్థులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మాధారం రమేష్ గౌడ్, డైరెక్టర్ శేఖర్, ప్రిన్సిపాల్ విక్రమ్, సుధాకర్, సురేష్, శోభారాణి, లావణ్య, మమత ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# మృతురాలి కుంటుంబానికి ఆర్థిక సహాయం

సెప్టెంబర్ 4 మన సాక్షి గొంతుకఆత్మకూరు(యం)మండలం పల్లెపహాడ్ గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు పోకల మల్లమ్మ,అనారోగ్య కారణంగ మరణించడం జరిగింది,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,బీఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో 5,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు,ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ,గ్రామశాఖ కాలే మల్లేష్,మాజీ ఎంపీటీసీ సుంకరి పరుశురాములు,మాజీ గ్రామశాఖ అధ్యక్షులు మిర్యాల బీరయ్య,సెక్రటరీ జనరల్ కొత్తపెల్లి పెంటయ్య,కొత్తపల్లి నరసయ్య,మాజీ వార్డ్ మెంబర్ వడ్డబోయిన సుధాకర్,ఆత్మకూరు మండలం టిఆర్ ఎస్వి సెక్రెటరీ జనరల్ గజ్జెల్లి మహేష్,సుబ్బురు కనకయ్య, లక్కర్స్ శంకరయ్య,లక్కర్స్ సత్యనారాయణ,సుంకర రామచంద్రు,కొత్తపెల్లి అశోక్, అల్లంచెట్టి రామచంద్ర , కొత్తపెల్లి శంకరయ్య,కాలే వెంకటేష్,ముత్తినేని రామచంద్ర కోమటి శెట్టి యాదగిరి, కొత్తపెల్లి మల్లయ్య,గజ్జెల్లి కుమార్,గజ్జెల్లి యాదగిరి, వడ్డెబోయిన రాజయ్య, పందుల నరసింహ,సుంకరి స్వామి తదితరులు పాల్గొన్నారు,



# జేఆర్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో వైభవంగా పూజలు అందుకున్న లంబోదరుడు

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నంలో జేఆర్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో గత 40 సంవత్సరాలుగా వినాయక నవరాత్రుల మండపాన్ని ఏర్పాటు చేసి, కాలనీలో అంగరంగ వైభవంగా, లక్ష్మి గణపతి హెూమాలు, భక్తి భజనలు, కీర్తనలు రామాయణం, భగవద్గీత వ్యాసరచన పోటీలు, గ్రామాలలో కనుమరుగైపోతున్న ముగ్గుల పోటీలు, ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గణనాథుడు స్వయంగా భక్తులపై అక్షింతలు వేస్తూ చూపరులను ఆకట్టుకుంటున్నాడు. శివతాండవం చేస్తున్న శివపార్వతులు వారి చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న కుమారస్వామి వారితోపాటు తెలంగాణలో అత్యంత మహిమ గల దేవుడు మల్లన్న విగ్రహాలను భక్తుల కోసం ఏర్పాటు చేస్తున్నామని, నిర్వాహకులు తెలిపారు.



# తీజ్ ఉత్సవాలలో పాల్గొన్న మంచిరెడ్డి కిషన్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:రంగారెడ్డి జిల్లాఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మంచాల మండలం చెన్నారెడ్డిగుడ గ్రామంలో ఘనంగా జరిగిన తీజ్ ఉత్సవాలలో బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొని, శ్రీ సేవాలాల్ మహారాజ్ కి ప్రత్యేక పూజలు నిర్వహించి, గిరిజన సోదరులందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల రమేష్, మాజీ చైర్మన్ భరత్ కుమార్, జెర్కోని రాజు, వనపర్తి బద్రీనాథ్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మల్యాల మండల స్థాయి పాఠశాలల క్రీడా ఎంపిక పోటీలు

మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్మల్యాల మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలను తాటిపల్లి గురుకుల పాఠశాలలో ఈ నెల 9 న అండర్14, అండర్ 17 బాలికలకు 10 న అండర్ 14 అండర్ 17 బాలురకు కబడ్డీ, ఖో- ఖో, వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ పోటీలలో క్రీడాకారులను ఎంపిక చేసి 16వ తేదీ నుండి జగిత్యాల జిల్లాలో జరుగనున్న జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనూ మల్యాల మండల జట్లను ఎంపిక చేయనున్నామని ఇందులో మండలములోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు పాల్గొనవచ్చుని మండల విద్యాధికారి నీలగిరి జయసింహ రావు గారు తెలిపారు. పాల్గొను విద్యార్థుల జన్మ దిన,తరగతి సర్టిఫికెట్ పాఠశాల ప్రధానోపాధ్యాయుల చే ధృవీకరణ చేయించి తీసుక రావాల్సిందిగా కోరారు. అండర్ 14విభాగం1- 1- 12, అండర్ 17 విభాగం1-1-09 తేదీల వారు అర్హులనీ తెలిపారు.



# అక్షయ్ ఇంక్లైవ్ ఆధ్వర్యంలో మహా అన్నదానం...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 4 హైదరాబాద్ అక్షయ ఎంక్లేవ్ లో ఇండస్ట్రీ ఓనర్ల ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి.గురువారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శోభన కాలనీ అక్షయ్ ఇంక్లైవ్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని అన్న ప్రసాద కార్యక్రమా న్ని దిగ్విజయం చేశారు. అనంతరం సాయంత్రం జరిగిన లడ్డు వేలం పాటలో శ్రీ బాలాజీ ఇంజనీరింగ్ అధినేత రాఘవ రాజు ఒక లక్ష 18 వేల రూపాయలకు వేలం పాటలో లడ్డు దక్కించుకున్నారు. అనంతరం రాఘవ రాజు నీ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఇండస్ట్రీ ఓనర్స్ అధ్యక్షులు దిడ్డి ప్రభాకర్ జనరల్ సెక్రెటరీ జి భాస్కర్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ కే కోటేశ్వరరావు సూర్య ప్రకాష్ రావు మోహన్ రెడ్డి గడ్డం కిషోర్ కుమార్ నామా సుధాకర్ బాబు శ్రీరాములు మల్లులో చంద్రశేఖర్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిలు గా పాల్గొన్నారు. అనంతరం భారీ ఊరేగింపుతో వినాయకుని నిమజ్జనానికి భారీగా తరలివెళ్లి నిమజ్జనం చేశారు.

# ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించిన మున్నూరు కాపు సంఘం సభ్యులు



మన సాక్షి గొంతు/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్మల్యాల మండల మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణానికై మండలం లో గల అన్నిగ్రామాల కుల సంఘాల సహకారం తో రెండు గుంటల ప్లాట్ కొనుగోలు ద్వారా సమకూర్చుకునగా ... నూతన భవన నిర్మాణ నిధుల మంజూరు నిమిత్తమై చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ను మండల సంఘ ప్రతినిధులు గురువారం రోజున కల్సి విన్నవించగా సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో సత్తయ్య , శ్రీనివాస్,గంగాధర్,సురేష్, శ్రీనివాస్, మల్లేశం , ప్రవీణ్ రమేష తదితరులు పాల్గొన్నారు.



# వినాయకుడికి ప్రత్యేక పూజలు, భక్తులకు అన్నదానం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)
శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డు గణేష్ నగర్ లో మాజీ కౌన్సిలర్ బిసోళ్ల సంధ్యారాణి అశోక్ కుమార్ దంపతులు 52వ సారి ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో వినాయకునికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ కౌన్సిలర్ దంపతులను స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మాజీ కౌన్సిలర్ దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.



# తల్లితండ్రులకు తిండి కరువాయే

## తిండి పెట్టాలంటూ ఆర్డీవో కు ఫిర్యాదు

మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్జగిత్యాల జిల్లా మాల్యాల మండలం లో గల పోచమ్మ వాడ కు చెందిన బాలె లక్ష్మి భాయ్,గంగాధర్ దంపతులకు వారి కొడుకులు పోషణ భాధ్యత పట్టించుకోవడం లేదని జగిత్యాల( ఆర్ డి ఓ )కు ఫిర్యాదు చేశారు. పిర్యాదు అందుకున్న ఆర్ డి ఓ వృద్ధ దంపతులకు సీనియర్ సిటిజన్ మెయింటనెన్స్ అండ్ వెలఫేర్ చట్ట రీత్యా ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చూస్తామని, తల్లి తండ్రులను పట్టించుకోని వారి పిల్లలు ఎంతో మంది జైలు పాలు అయ్యారని, కౌన్సెలింగ్ తరువాత వారి వారసులు వారి తప్పులను తెలుసుకొని తల్లిదండ్రులను బాధ్యతాయుతంగా చూసుకున్న వారసులు ఎందరో ఉన్నారని ఓ సందర్భంలో తెలిపారు. ఈ ఫిర్యాదు ఇవ్వడానికి ఫిర్యాదుదారు వెంట జగిత్యాల మానవ హక్కుల సంస్థ ప్రతినిధి ఖాజా నయీముద్దీన్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి ప్రజా సేవకుడు పగడాల సైదన్న



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏడుకొండలు తిరుమలగిరి సాగర్ మండలం

తిరుమలగిరి సాగర్ మండలకేంద్రంలో తిరుమలగిరి గ్రామంలో నివాసం ఉంటున్న అనుముల అంజయ్య తాపీ మేస్త్రి గా జీవనం సాగిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ ఉంటున్నాడు రోజువారీగా తన జీవనాధారంలో భాగంగా కూలికి వెళ్ళగా అంతస్తు పై భాగంలో కట్టుబడి కడుతుండగా అనుకోకుండా ప్రమాదవశాత్తు జారి కిందపడడం జరిగింది మేజర్ గా కాలు ప్యాచర్ కావడం జరిగింది వెను వెంటనే హాస్పిటల్లో చేర్పించడం జరిగింది ఆ విషయం తెలుసుకున్న ప్రజా సేవకుడైన పగడాల సైదన్న ప్రజా సేవ చేయడమే ధ్యేయంగా పెట్టుకున్న పగడాల సైదన్న అన్నా అనగానే నీ వెన్నంటూ ఉన్నా అంటూ సహాయం చేయడమే లక్ష్యంగా సేవ చేయడమే ధ్యేయంగా పెట్టుకున్న సైదన్న స్వచ్ఛమైన మనసుతో మధురమైన ప్రేమతో అందరి పట్ల అనురాగంతోమంచి మనసుతో అనేక రకాలుగా ఇబ్బంది పడుతున్న వారికి గ్రామంలో, ఆపదలో ఉన్న పేదలకి మనకు చేతనైన సహాయం అందించగలిగితే అంతకంటే మంచి భాగ్యం మరొకటి లేదు కదా అని విషయం తెలుసుకున్న సైదన్న హుటాహుటిన హాస్పిటల్లో వెళ్లి అక్కడ అనుముల అంజయ్య ని పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకొని డాక్టర్లను కలిసి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని తెలుసుకొని త్వరగా కోలుకొనేటట్టుగా అతనికి ట్రీట్మెంట్ చేయండి అని చెప్పి తన భార్య అయిన అనుముల అంజమ్మ కలిసి ఈ అత్యవసర సమయంలో మెడిసిన్ కి కావలసిన అవసరాలకు తీసుకోమని ఒక పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశాడు ఇలా తిరుమలగిరి చుట్టుపక్కల పరిసర ప్రాంత ప్రజలకు ఎలాంటి హానీ జరిగిన నేనున్నానంటూ ముందుకు వస్తూ సహాయం సేవ చేయడమే తన కర్తవ్యంగా మలుచుకుంటూ ప్రజల దీవెనలు పొందుతున్న పగడాల సైదన్న అనుముల అంజయ్య సతీమణి మాట్లాడుతు ఈ ఆపద సమయంలో మా కుటుంబ సభ్యుల్లో ఒక మా అన్నగా నువ్వు రావడం చాలా సంతోషంగా ఉంది అని ఇంకా మానవత్వం బ్రతికి ఉంది అనడానికి నిదర్శనం ఇదే అని ఆ ఆర్థిక సాయం పొందిన ఆ కుటుంబ సభ్యులు అన్నారు



# అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసిన మోకిల పోలీసులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్పల్లి: అక్రమ గంజాయి కేసులో పట్టుబడ్డ ఇద్దరు వ్యక్తులను, గంజాయి సేవించిన ఎనిమిది మంది విద్యార్థులను మోకిల పోలీసులు గురువారం అరెస్టు చేశారు. సీఐ వీరబాబు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి శంకర్పల్లి మండల పరిధిలోని ఓ ప్రైవేటు కళాశాలకు చెందిన 8 మంది విద్యార్థులు, మహారాజ్ పేట్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అక్రమంగా 300 గ్రాముల గంజాయిని తరలిస్తుండగా రాజేంద్రనగర్ ఎస్ఓటి, మోకిల పోలీసులకు పట్టుబడ్డారు. వారి వద్ద నుండి గంజాయిని స్వాధీనం చేసుకొని, అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. యువత భవిష్యత్తు చెడగొట్టేలా మత్తు పదార్థాల వినియోగం, రవాణా, విక్రయాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. అక్రమంగా గంజాయిని ఎవరైనా తరలిస్తే వారిని గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సిఐ కోరారు.



# పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

మన సాక్షి గొంతుక/మల్యాల,నేరెళ్ళ శ్రీనివాస్పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మల్యాలమండల కన్వినర్ ముప్పారపు రామస్వామి ఆధ్వర్యంలో సర్వాపూర్ గ్రామం లో ఎం ఆర్ పి ఎస్ నాయకులు వృద్ధులు, వికలాంగుల, ఒంటరి మహిళల ఆసరా పెన్షన్ పెంపు పై కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ పాల్గొని ఆయన మాట్లాడుతూ ఆసరా పెన్షన్ దారులకు 2000 నుండి నాలుగు వేయిల వరకు, వికలాంగులకు4000 నుండి 6000 వేయిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, సెప్టెంబర్ 5న గంగధర లోని వాస్ గార్డెన్ లో మహాగర్జన సన్నాహక సదస్సుకు ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొంటారన్నారు. వికలాంగులు వృద్ధులు ఒంటరి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయంతం చేయాలనీ కోరారు..ఈ కార్యక్రమంలో కొత్తూరి నర్సయ్య, భూత్కూరి శేఖర్, పోచయ్య, కొత్తూరి ఎల్లయ్య, మల్యాల లక్ష్మి, లంక ప్రమీల, శనిగరపు మల్లవ్వ, లంక రాజవ్వ, బూత్కూరి ఉమ, కొత్తూరి సరోజ, కొత్తూరి లక్ష్మి మల్యాల నాగయ్య, లచ్చయ్య, రుక్కమ్మా, కొమ్ము సరోజన తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)
శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రేవతి హై స్కూల్ ఆవరణలో గురువారం ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. విద్యార్థుల అభ్యున్నతే ఉపాధ్యాయుడి విధి అని అన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులను విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ పావని, ప్రిన్సిపాల్ విజయ శేఖర్, ఇన్చార్జ్ అర్చన, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల ప్రవాసి కార్యక్రమం



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 04 న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండలంలో గురువారం నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు పిలుపు మేరకు మండల ప్రావాసి కార్యక్రమంలో భాగంగా ప్రవాసి ఇంఛార్జి జిల్లా ప్రధాన కార్యదర్శి నలువల తిరుపతి,జిల్లా కోశాధికారి క్యాతం దశరథ రెడ్డి,ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతు స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ గ్రామాల్లో బిజెపి అభ్యర్థిని గెలుపే దిశగా కృషి చేయాలని పార్టీ ఇచ్చే సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో ప్రజల దృష్టికి తీసుకు వెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు చెవులమద్ది శేఖర్,సీనియర్ నాయకులు కట్ట మహేష్,మండల కోశాధికారి భీమా జలపతి, పట్టణ అధ్యక్షుడు సంగెం కళ్యాణ్, జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు

# నేడు బంజారాల రౌండ్ టేబుల్ సమావేశం

## పోస్టర్ ఆవిష్కరించిన బంజారా నాయకులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:గిరిజన తెగల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్న సోయం బాబురావు తెల్లం వెంకట్రావు లను కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించాలని రాజ్యాంగ హక్కులను భారత పార్లమెంట్ ను అవమాన పరుస్తూ బంజారా జాతిని అవహేళన చేస్తూ ఆత్మగౌరవాన్ని ఆత్మాభిమానాన్ని కించపరుస్తుండడాన్ని నిరసిస్తూ జనగామ జిల్లా కేంద్రంలో విజయ ఫంక్షన్ హాల్ లో నేడు(శుక్రవారం) నిర్వహించనున్న రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని బంజారా నాయకులు పీసీసీ సభ్యులు డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్,మూఢ్ లక్ష్మణ్ నాయక్ అజ్మీరా స్వామి నాయక్ వాంకుడోతు అనిత పిలుపునిచ్చారు.గురువారం నాడు జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జనగామ జిల్లా బంజారాల రౌండ్ టేబుల్ సమావేశం పోస్టర్ లాకావత్ నరేష్ నాయక్ భూక్యా వాసు నాయక్ అధ్యక్షతన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోయం బాబురావు గతంలో టిఆర్ఎస్ పార్టీలో ఉండి బంజారాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని,తరువాత బిజెపిలో చేరి అదే నినాదాన్ని ఇచ్చారని నేడు కాంగ్రెస్ పార్టీలో చేరి బంజారాలను ఎస్టి జాబితా నుండి తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడాన్ని ఖండిస్తున్నామని బంజారా తెగను కించపరుస్తూ ఆత్మాభిమానాన్ని ఆత్మగౌరవాన్ని అవహేళన చేస్తూ బంజారా తెగను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి రాజ్యాంగ హక్కులను భారత పార్లమెంట్ ను అవమానిస్తున్న సోయం బాబురావు తెల్ల వెంకటరావులను కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు.వీరిని కాంగ్రెస్ పార్టీలో నుంచి బహిష్కరించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున బంజారాలను చైతన్యం చేసి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక కోసం జిల్లాలోని 12 మండలాలలో గల బంజారా మాజీ ప్రజాప్రతినిధులు ఉద్యోగులు విద్యావంతులు డాక్టర్ లు వ్యాపారస్తులు వివిధ బంజారా సంఘాల నాయకులు వివిధ రాజకీయ పార్టీలలోని బంజారా నాయకులు ఈ సమావేశంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఆదివాసీ నాయకులమని చెప్పుకుంటున్న సోయం బాబురావు తెల్ల వెంకటరావులు అటవీ హక్కుల చట్టాన్ని పీసా చట్టాన్ని ,1/70 యాక్ట్ ను అదే విధంగా ఏజెన్సీ ప్రాంతాలలో 100% ఉద్యోగాలకు గిరిజనులకు ఇవ్వాలని జీవో నెంబర్ 03ను సాధించుకోవడం కోసం సోదర కోయ గుండు తెగలకు కావలసిన సౌకర్యాల కోసం ఉద్యమాలు చేయకుండా బంజారాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని గిరిజన తెగల మధ్య వైషమ్యాలు రెచ్చగొడుతున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో భూక్యా చందు నాయక్,మాజీ ఎంపీటీసీ కొర్ర కాలురాం నాయక్,మాజీ సర్పంచ్ భూక్యా కోట నాయక్,దరావత్ శంకర్ నాయక్,ధరావత్ రమేష్ నాయక్ భూక్యా శివరాం నాయక్ ధరంసోత్ కొమురెళ్ళి నాయక్,గూగులోత్ కనకరాజు,గూగులోత్ వెంకట్ నాయక్,జాటోత్ గోర్ సింగ్ నాయక్,గూగులోత్ భాస్కర్ నాయక్,బానోత్ జవర్ లాల్,శ్రీనువాస్ తదితరులు పాల్గొన్నారు



# ఊరేగింపు ట్రాలీ పంపిణీ

## బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామిరెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని నందివనపర్తి, యాచారం గ్రామానికి బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఉప్పరిగూడ మాజీ సర్పంచ్ బూడిద రాంరెడ్డి, గ్రామాలలో విగ్రహాలను ఊరేగించడానికి సంబంధించిన ట్రాలీని డొనేషన్ చేశారు.దీనిపట్ల నందివనపర్తి యాచారం గ్రామస్థులందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెత్తుల మాజీ సర్పంచ్ చిలుకల యాదగిరి హ్యూమన్ రైట్స్ కమిషన్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు నరాల వెంకటేష్, ఉప్పల భాస్కర్, బిక్షపతి, బి ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# శంకర్‌పల్లి రెడ్డి కాలనీ గణేశుని లడ్డు విజేత పెద్దోళ్ల గోవర్ధన్ రెడ్డి

## రూ. 1,01,000 లకు కైవసం

మన సాక్షి గొంతుక ప్రతినిధి: శంకర్‌పల్లి/ (రాజేష్ గౌడ్ గండేటి):
శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో గల రెడ్డి కాలనీలో గురువారం రాత్రి కాలనీవాసులు ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద లడ్డు వేలంలో లడ్డూను పెద్దోళ్ల గోవర్ధన్ రెడ్డి రూ. 1 లక్ష ఒక వెయ్యికి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు బద్దం కృష్ణారెడ్డి లడ్డు విజేతకు లడ్డును అందజేశారు. కార్యక్రమంలో బద్దం గోపాల్ రెడ్డి, ధర్మాన్నగారి గోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పరమా రెడ్డి, అనంతరెడ్డి, జైసింహ రెడ్డి, మాధవరెడ్డి, మల్లారెడ్డి, రాజిరెడ్డి, భక్కారెడ్డి, బసవరాజు, లక్ష్మయ్య, మహిళలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

## మాజీ ఎంఈఓ జిహెచ్ఎం, పి మహేందర్



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:సెప్టెంబర్ 5 సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన శుభాకాంక్షలు సందర్భంగా ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, మాజీ ఎంఈఓ, జిహెచ్ఎం పి మహేందర్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం కూడా మంచి విద్యా బోధనతో పాటు విద్యార్థులకు మంచి ఫలితాలు రావాలని ఆకాంక్షిస్తూ వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు మంచి జరగాలని కోరారు.



# మహమ్మదాబాద్ మండల స్థాయి ఖో-ఖో పోటీలు:

మన సాక్షి గొంతుక/ (మహమ్మదాబాద్, ప్రతినిధి సెప్టెంబర్ 04):మండల పరిధిలోని సెప్టెంబర్ 4, 2025: పల్లవి పాఠశాలలో స్కూల్ నంచర్ల గేట్ ఎక్స్ రోడ్ లో గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహమ్మదాబాద్ మండల స్థాయి ఖో-ఖో పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ టోర్నమెంట్‌లో అండర్-17 మరియు అండర్-14 విభాగాల్లో బాలురు, బాలికల జట్లు అద్భుతమైన ప్రదర్శన కనబరిచాయి. పోటీల అనంతరం జరిగిన బహుమతుల ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించబడింది.విజేతల వివరాలు:అండర్-17 బాలుర విభాగం:మొదటి స్థానం: జెడ్ పి హెచ్ ఎస్ నంచర్లరెండవ స్థానం: జడ్.పి.హెచ్.ఎస్ (బాయ్స్) మహమ్మదాబాద్అండర్-17 బాలికల విభాగం:మొదటి స్థానం: గురుకుల (బాలికల) నంచర్లరెండవ స్థానం: జెడ్ పి హెచ్ ఎస్ నంచర్లఅండర్-14 బాలుర విభాగం:మొదటి స్థానం: జెడ్ పి హెచ్ ఎస్ నంచర్లరెండవ స్థానం: జడ్పీహెచ్ఎస్ (బాయ్స్) మహమ్మదాబాద్అండర్-14 బాలికల విభాగం:మొదటి స్థానం: కేజీబీవీ (బాలికల)మహమ్మదాబాద్జిరెండవ స్థానం:జడ్పిహెచ్ఎస్ నంచర్లబహుమతుల ప్రధానోత్సవం:ప్రథమ మరియు ద్వితీయ బహుమతులను ప్రముఖులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ రుద్రారెడ్డి, ఎంఈఓ రాజు నాయక్, ఎంఎన్ఓ సురేందర్ రెడ్డి, పల్లవి స్కూల్ కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ మాధవి లత, జడ్పిహెచ్ఎస్ మహమ్మదాబాద్ పీడీ శ్రీనివాస్ రెడ్డి, జెడ్ పి హెచ్ ఎస్ నంచర్ల పీడీ అబ్దుల్ బిన్ అహ్మద్, జడ్.పి.హెచ్.ఎస్ మహమ్మదాబాద్ బాలికల పీడీ, గురుకుల కేజీబీవీ పీఈటీలు, మరియు ప్రైవేట్ పాఠశాలల పీఈటీలు పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు

# గంజాయి అక్రమ రవాణా ఇద్దరు యువకుల అరెస్ట్



మన //సాక్షి //గొంతుక// గోదావరిఖని// గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా.కేంద్రంగా కొనసాగుతున్న గంజాయి అక్రమ రవాణా గుట్టును వన్ టౌన్ పోలీసులు రట్టు చేశారు. ఇద్దరు యువకులను అరెస్ట్ చేశారు. బుధవారం సాయంత్రం పట్టణ పోలీస్ స్టేషన్లో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మడత రమేష్ గంజాయి అక్రమ రవాణాకు సంబంధించి అరెస్టు వివరాలు వెల్లడించారు. అరెస్ట్ అరెస్ట్ అయిన వారిలో కోడూరి అభినవ్ వర్ధన్, చెరుకు శ్రీనివాస్ ఉన్నారని, వీరి నుండి 1 కిలో 220 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఏసిపి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదగించాలనే దురుదేశ్యంతో గంజాయి అమ్మకాలకు పాల్పడుతున్నారన్నారు. కొత్తగూడెం ప్రాంతానికి చెందిన అభినవ్ వర్ధన్ ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ వచ్చిన డబ్బులు జల్సాలకు సరిపోక గంజాయి అమ్మితే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చనే ఉద్దేశంతో గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్నాడని చెప్పారు. సులభంగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో గంజాయ్ అక్రమ రవాణా చేసేవాడు. ఇదే క్రమంలో గోదావరిఖని చెందిన శ్రీనివాసు వల్ల అక్క కొత్తగూడెంలో ఉండగా అక్కడికి వెళ్లిన సమయంలో అబినవ్ తో పరిచయం ఏర్పడిందన్నారు. ఈ పరిచయం కాస్త స్నేహంగా మారి గంజాయి అక్రమ రవాణాకి ఇద్దరు ఒక్కటై ఇద్దరికీ గంజాయి అలవాటు ఉండటం వల్ల ఇద్దరు కలిసి సేవించేవారన్నారు. అభినవ్ గోదావరి అవతల సీలేరు నుండి గుర్తుతెలియని వ్యక్తులు వద్ద గంజాయి తీసుకుని రాగా వారి దగ్గర నుండి తక్కువ ధరకి కొని ఎక్కువ ధరకు చిన్నచిన్నపట్టుకున్న నిందితులతో పోలీసులుప్యాకెట్లుగా చేసి అమ్ముదావని ఉద్దేశ్యంతో శ్రీనివాస్ మొదట 250 గ్రాములు గంజాయి తీసుకువచ్చి ఒక వ్యక్తి తో అమ్మినట్లు వివరించారు. అదే క్రమంలో శ్రీనివాస్ కూడా అభితో గోదావరి ఖనిలో గంజాయికి మంచి డిమాండ్ ఉందని అమ్మితే ఎక్కువ డబ్బులు వస్తాయని గంజాయి తీసుకొని వచ్చి గోదావరిఖనిలో అమ్మేవాడన్నారు. గణేష్ నిమజ్జనం ఉండడంతో ఈ ప్రాంతంలోని యువతకు గంజాయి అమ్మినట్లయితే ఎక్కువ డబ్బులు వస్తాయని ఉద్దేశంతో శ్రీనివాస్ అభినవ్ కి ఫోన్ చేసి ఒ కకిలో గంజాయి కావాలని 15 వేలకు మాట్లాడి 5వేలు కూడా ఇచ్చి మిగతావి గంజాయి తీసుకు వచ్చినాక ఇస్తానని చెప్పాడ న్నారు. అభినవ్ భద్రాచలం గోదావరి ఒడ్డు అటవీ ప్రాంతం నుండి ఒక కిలో గంజాయి పట్టుకుని రాగా నమ్మదగిన సమాచారం మేరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు పట్టు కున్నారు. గంజాయ్ అమ్మే నిందితులను చాకచక్యంగా పట్టు కున్న సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐ రమేష్, అనూష, క్రైమ్ పార్టీ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రమేష్, శ్రీనివాస్, సదానందం, కానిస్టేబుల్స్ రమేష్, మధుకర్, మధుసూదన్ ను ఏసిపి అభినందించారు.

# ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం



మన సాక్షి గొంతుక/ (మహమ్మదాబాద్.ప్రతినిధి 04, సెప్టెంబర్): చిన్నాయపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన కొత్త ఇంటి గృహప్రవేశ కార్యక్రమం సెప్టెంబర్ 4, 2025 (గురువారం) శోభాయమానంగా జరిగింది. ఈ వేడుకలో పరిగి ఎమ్మెల్యే, వికారాబాద్ డీసీసీ అధ్యక్షులు డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి, ఐఎఫ్ఎస్ అధికారి కృష్ణ, మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, పెద్దలు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని ఆనందోత్సవ వాతావరణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా లబ్ధిదారురాలికి కాంగ్రెస్ ప్రభుత్వం తరఫున రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందజేయబడింది. సొంత ఇల్లు సాకారమైన సంతోషంలో లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం తమ జీవితంలో కొత్త ఆరంభాన్ని సూచిస్తుందని, సొంత ఇల్లు అనే కల నెరవేరినందుకు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అగ్రగామ్యమైన ప్రాధాన్యత ఇస్తోందని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంత గూడు కల్పించడమే తమ ధ్యేయమని వెల్లడించారు. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ పథకం రాష్ట్రవ్యాప్తంగా సఫలీకృతమవుతోంది. ఇది పేదల కలలను సాకారం చేస్తోంది," అని ఆయన అన్నారు.కార్యక్రమంలో ఐఎఫ్ఎస్ అధికారి కృష్ణ, పీడీ భాస్కర్, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేఎం నారాయణ, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కమతం విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా, మాజీ వైస్ ఎంపీపీ రాధారెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.




# తీజ్ పండుగ మహోత్సవంలో

## పాల్గొన్న మంచాల సహకార సంఘం చైర్మన్ వేదిరే హన్మంతు రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాలమంచాల మండలం చెన్న రెడ్డి గూడ గ్రామంలో గిరిజనుల తిజ్ పండుగ సందర్భంగాతిజ్ పండుగ మహోత్స వంలో పాల్గొని గిరిజనుల సంప్రదాయదుస్తులుధరించి,సేవలాల్ మహా రాజ్ మేరమ్మయాడికి ప్రత్యేకపూజలుచేసిన,మంచాల వ్యవసాయ సహకారసంఘంచైర్మన్,వెదిరే హన్మంతు రెడ్డివిఆర్వన్‌ఫౌండేషన్‌చైర్మన్,వెంకటేశ్వరరెడ్డి,మంచాల,మండలంకాంగ్రెస్‌పార్టీమండలఅధ్యక్షులువింజమురిరాంరెడ్డి,డైరెక్టర్,జెనిగేవెంకటేష్,యాదవ్,ఈకార్యక్రమలోకాంగ్రెస్‌పార్టీమంచాలమండలంకిసాన్,సెల్,అధ్యక్షుడు కావలిబుగ్గరాములుముదిరాజ్ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్షులు రావులబాషా,కాంగ్రెస్,పార్టీ,సీనిర్ నాయకుడుమాధగోని జంగయ్యగౌడ్,చెన్నరెడ్డిగూడమాజీ సర్పంచ్ కిషన్ నాయక్,పగడాల లక్ష్మణ్,స్వామిచెన్నరెడ్డిగూడ,గిరిజనులుకాంగ్రెస్,పార్టీనాయకులు,తదితరులుపాల్గొన్నారు.



# విఘ్నేశ్వరుడి ప్రత్యేక పూజ,

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న నిశాంత్ రెడ్డి...

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 04 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండలం శ్రీరాములపల్లె గ్రామంలో మహంకాళి యూత్ సభ్యుల విఘ్నేశ్వరుడుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్,గొల్లపెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గౌతమ్ రాజ్,వైస్ చైర్మన్ పులపాటి రాజిరెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల రాజిరెడ్డి,గడ్డం తిరుపతిరెడ్డి, నల్ల రాంరెడ్డి, కాసారపు ప్రవీణ్,మహంకాళి యూత్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# నాయకుడి ని కోల్పోవడం పార్టీకి తీరని లోటు...



మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మూల రాజిరెడ్డి మృతి పార్టీ కి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అన్నారు . జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి కి సమాచారం తెలియజేయడంతో కార్యకర్తలను నాయకులను ఆదేశించడంతో రాజిరెడ్డి పార్ధివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించాలని నాయకులను కార్యకర్తలను వారి ఇంటికి వెళ్లి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెండు రోజులలో ఆ కుటుంబ సభ్యులను డిసిసిఅధ్యక్షుడుపరామర్శించనున్నట్లు నాయకులు తెలియజేశారు.


ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, మాజీ ఎంపిటిసి ఎండి మసూద్, జిల్లా సందీప్, గుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు, మట్టి బాలరాజు, మాసాపేట రవీందర్ రెడ్డి, పిన్నింటి నారాయణరెడ్డి, బాలకిషన్ గౌడ్, మట్టి శ్రీనివాస్, జంగిలి స్వామి, ఏళ్ల చంద్రారెడ్డి , అంబాల ఆగయ్యగౌడ్, జ్యోతి భాస్కర్,మ్యకల రమేష్ , గంగరబోయినమహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# సిద్దేశ్వరుడి దేవస్థాన హుండీల లెక్కింపు...

ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కొడువటూరు గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సిద్దేశ్వర స్వామి దేవస్థానం, నందు గురువారం రోజున హుండీలు విప్పి లెక్కించగా 5.00.345 ఐదు లక్షల ముడు వందల నలభై ఐదు,వచ్చినవి అని తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ , ఎం వెంకటలక్ష్మి కార్యనిర్వాహణాధికారి చిందం వంశీ, దేవస్థాన కమిటీ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి ,ధర్మకర్తల మండలి సభ్యులు ఆలయ ప్రధానఅర్చ కులు ఓం నమశివాయ ,అర్చకులు మరియు సిబ్బంది శ్రీ వెంకటేశ్వర సేవా సమితి మహబూబ్ ఆలయ సిబ్బంది శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇక్కడి వినాయకుడు ఓ ప్రత్యేకం



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 4 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్ )

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలంలో వినాయక చవితి వేడుకలు ఇజం యూత్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఎంతో సందడిగా జరుగుతాయి.నవరాత్రులు ఒక్కో రోజు ఒక్కో ప్రత్యేకతతో ఇక్కడి విగ్నేశ్వరుడు పూజలు అందుకుంటాడు ప్రతి ఏటా ఇజం యూత్ సభ్యులు అందరూ కలిసి వినాయకుని ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రతిష్ట చేస్తారు ఇది ఇలా ఉంటే ఈ వినాయకుడి ఓ ప్రత్యేకం ప్రతి సంవత్సరం భక్తులు ఈ వినాయకుడి వద్ద కోరిన కోరికలను తీరుస్తున్నాడని వీరి నమ్మకం పక్క గ్రామాల నుంచి ఇక్కడికి వచ్చి ప్రత్యేక పూజలు చేస్తారు. వినాయక పండుగ వేడుకలను, పూజలను,ఆచారాలను సూచిస్తు వినాయకుడిని పూజించడం ద్వారా విఘ్నాలు తొలగిపోయి విజయం లభిస్తుందని వీరు నమ్ముతారు. వినాయకుడిని నవరాత్రులు మూసుకొని ఇజం యూత్ సభ్యులు అందరూ కలిసి నిమజ్జనం భాజా భజంతులతో మేళతాళాల మధ్య ఊరేగింపుగా సాగి పవిత్ర గంగా నదిలో నిమజ్జనం చేస్తాం